చిన్నశంకరంపేట: మిర్జాపల్లిలో ప్రచారం చేస్తున్న మాజీ ఏఎంసీ చైర్మన్ రమణ

రామాయంపేట రెడ్డి కాలనీ ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

రామాయంపేట/రామాయంపేట రూరల్/మెదక్ రూరల్/చిన్నశంకరంపేట, నవంబర్ 26: బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ఇంటింటికీ ప్రచారం చేస్తున్నారు. ఆదివారం పట్టణంలోని కేసీఆర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, రెడ్డి కాలనీ, రజక, బీసీ, ఒడ్డెర కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ కార్తు గుర్తుకు ఓటేయ్యాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. మున్సిపల్‌లోని రెడ్డి కాలనీ, గొల్పర్తి గ్రామంలో కౌన్సిలర్లు చంద్రపు శోభ, మల్యాల కవిత, బొర్ర అనిల్, సుందర్‌సింగ్, నాగరాజు, దేమే యాదగిరి ఇంటింటికీ ప్రచారాలు చేశారు.

☛ రామాయంపేట మండలం అక్కన్నపేట, దామరచెర్వు, రాయిలాపూర్, ప్రగతి ధర్మారం, రాయిలాపూర్, కాట్రియాలతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం ముమ్మరంగా ప్రచారం చేశారు. మెదక్ ఎమ్మెల్యేగా పద్మక్కను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు, తెలంగాణ ప్రజలకు మంచి నాయకురాలు అందిద్దామన్నారు.కార్యక్రమాల్లో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

☛ మెదక్ మండలంలోని పేరురూలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఏగోండ గడపగడపకూ వెళ్లి వివరించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగౌడ్‌తో కలిసి ఆయన పద్మాదేవేందర్‌రెడ్డి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సిద్ధిరాములు, వెంకట్, రజాక్, సత్యనారాయణ, శ్రీనివాస్, రాములు, యాదగిరి, దుర్గయ్య పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట: కామారంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న యాదగిరి యాదవ్

రామాయంపేట: రాయిలాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గొల్పర్తిలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ కవిత కిషన్

పేరురూలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఏగోండ

☛ చిన్నశంకరంపేట మండలంలోని మిర్జాపల్లిలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం మాజీ ఏఎంసీ చైర్మన్ రమణ, మాజీ ఎంపీపీ కృపావతి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్లుపల్లిలో బీఆర్ఎస్ నాయకుడు గణేశ్, కామారంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు యాదగిరియాదవ్ ఇంటింటా ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారంలో మండలంలోని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సింగిల్‌విండో చైర్మన్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, AT: MEDAK
O.S.No. 1078 OF 2022

Between:
Sri Kyasa Yugandhar and 3 Others ...Plaintiffs
AND
Sri Jakkidi Ram Krishna Reddy and Others ...Defendants

To,
1. Sri. Vadla Nandam alias Vadla Dayanandam Chary,
S/o. Late Brahmaiah, Aged: 63 years, Occ: Agriculture, **...Defendant No.2**
2. Sri Vadla Santhosh Chary,
S/o. Rajanarsaiah, Aged about 39 years, Occ: Central Goverment Service, **...Defendant No. 6**
3. Smt Vadla Kavitha, S/o. Santhosh Chary Aged about 37 years, Occ: Housewife, **...Defendant No. 7**
Def.No. 2,6,7 are R/o. Lingareddypet Village, Manoharabad Mandal, Medak District, Telagana State

Whereas the Plaintiffs above named have instituted a Suit against you and others for Declaration of Title, Perpetual Injunction and Cancellation of Sale Deeds with regard to all that Agriculture land bearing Survey No. 217 అ, extent of Acre 1-24 1/2 guntas, (One acre twenty four and half guntas), dry land, situated at Lingareddypet Village, Manoharabad Mandal, Medak within the limits of G.P. Lingareddypet, Manoharabad, Medak District. You are hereby summoned to appear in the above Honourable Court in person or by a pleader duly instructed on the **20th day of December 2023** at 10-30 AM to answer the claim. Therefore please take notice and appear personally or through your counsel in the above said suit on **20-12-2023** failing which the matter will be heard and determined exparte.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- **E. PRAVEEN,** Advocate,
Counsel for Plaintiffs
H.No. 7-1-143, Maruthi Street,
Secunderabad-500003 TS
Phone Nos. 9848016513, 9542421000

పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల యూత్ నాయకులు

బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులతో పద్మాదేవేందర్‌రెడ్డి

బీఆర్ఎస్‌లో మైనార్టీల నాయకుల చేరిక

చిన్నశంకరంపేట/మెదక్ రూరల్, నవంబర్26: ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని బీఆర్ఎస్ మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్‌కు చెందిన కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు అక్బర్‌తోపాటు మరో 50 మంది మైనార్టీ నాయకులు అంబాజీపేటకు చెందిన 20 మంది యువకులు పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పద్మాదేవేందర్‌రెడ్డి గులాబీ కండువాలను కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. పద్మాదేవేందర్‌రెడ్డి విజయం కోసం తమవంతు కృషి చేస్తామని అక్బర్, యువకులు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాధవి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు, ఎంపీటీసీ, యాదగిరి, నాయకులు నరేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మెదక్ మండలంలోని మంబోజిపల్లిలోని వివిధ పార్టీ యూత్ నాయకులు, యువత బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు తెలుపుతు ఆదివారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్, నాయకులు రాములు, జయరాంరెడ్డి, గంజి నవీన్, వేంకటేశం, రమేశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే మాలల సంపూర్ణ మద్దతు: రాంచందర్

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 26: తెలంగాణలోని మాలల సమస్యలను పరిష్కరిస్తామన్న బీఆర్ఎస్ పార్టీకే మాలలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాల సంఘాల రాష్ట్ర నాయకులు అనిల్, కనకరాజు, సుధాకర్, లక్ష్మణ్, పోచయ్య తదితరులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనని, హైదరాబాద్‌లో భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని కేసీఆర్ ప్రతిష్టించడం ఎంతో హర్షించదగిన విషయమన్నారు. నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరును నామకరణం చేయడం శుభసూచికంగా భావిస్తామన్నారు. దళిత బంధు పథకం ద్వారా దళితులు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందడానికి దళిత బంధు పథకం ఎంతో ఉపయోహపడుతుందన్నారు. మెదక్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఏడుపాయల వనదుర్గా భవానీమాత సన్నిధిలో భక్తుల సందడి

ఏడుపాయల్లో భక్తుల సందడి

పాపన్నపేట, నవంబర్ 26: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవానీమాతను ఆదివారం పెద్ద ఎత్తున్న భక్తుల దర్శించుకున్నారు.భక్తులు మంజీరా నదిలో పుణ్యస్నానాలు చేసి ఒడి బియ్యం, కుంకుమార్చనాలు, తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బంది రాకుండా ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఈవో మోహన్ రెడ్డి, సిబ్బంది ఏర్పాట్లు చేశారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించగా పాపన్నపేట ఎస్సై మహిపాల్ రెడ్డి భక్తులకు ఇబ్బందులకు తలెత్తకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.

బైకును ఢీకొన్న హార్వెస్టర్.. వ్యక్తి మృతి

రామాయంపేట, నవంబర్ 26: బైక్‌ను హార్వెస్టర్ ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన రామాయంపేట మండలం దామరచెర్వు శివారులో శనివారం రాత్రి జరిగింది. రామాయంపేట పోలీసుల కథనం ప్రకారం.. తమిళనాడులోని తిరువనమలై జిల్లా చెర్వట్ మండలం నమ్మతోడు గ్రామానికి చెందిన శేఖర్‌రాజు బైక్‌పై రాత్రి తన తోటి స్నేహితులకు రామాయంపేట హోటల్ నుంచి భోజనం తీసుకువెళ్తుండగా హార్వెస్టర్ బైకును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ హార్వెస్టర్‌లో ఇరుక్కుపోగా బైక్‌పై ఉన్న వ్యక్తి అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. రామాయంపేట ఎస్సై.రంజిత్ ఘటనా స్థలికి వెళ్లి మృతదేహాన్ని రామాయంపేట మార్చురీకి తరలించారు. ఆదివారం మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని మృతుడి స్వగ్రామానికి తీసుకెళ్లారు.

మెదక్ చర్చి ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

కిటకిటలాడిన మెదక్ చర్చి

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 26: మెదక్ చర్చి భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం రాష్ట్ర నలుమూలలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు, పర్యాటకులు తరలిరావడంతో చర్చి ప్రాంగణమంతా కిటకిటలాడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో వందలాది భక్తులు పాల్గొన్నారు. ప్రార్థనల్లో ఫాస్టర్లు శ్రీనివాస్, సువర్ణ, జైపాల్, డేవిడ్ రిచర్డ్స్, చర్చి కమిటీ సభ్యులు గంట సంపత్, సువన్‌డ్లగ్స్, నోబుల్‌సన్, సంశాన్ సందీప్, ఫ్రాంక్ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

41 వేల దీపాలతో కార్తిక దీపోత్సవం

మెదక్ రూరల్, నవంబర్ 26: కార్తికమాసం పురస్కరించుకుని మెదక్ మండలంలో కార్తిక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం మంబోజిపల్లి శివారులోని కొయ్యగుట్టపై కొలువు దీరిన శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో పూజారి మల్లన్న ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేకపూజలు, రాత్రి 41వేల దీపాలతో ఆలయంలో కార్తిక దీపోత్సవం నిర్వహించారు. గరుడగంగ సరస్వతీ ఆలయంలోని శివ కేశవుల కాశీ స్ఫటికలింగేశ్వరస్వామికి పంచామృత అభిషేకాలు, విశేషాలంకరణ, ప్రత్యేకపూజలు, దీపోత్సవం నిర్వహించారు. మహిళలు ఉసిరి చెట్టుకు పూజలు చేసి దీపాలు వెలిగించారు. భక్తులతో అలయాలు కార్తిక శోభతో కళకళలాడాయి. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయవ్యవస్థాకుడు దోర్బల రాజమౌళిశర్మ, సర్పంచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి ఆలయంలో కార్తిక పూజలు

రామాయంపేట, నవంబర్ 26: రామాయంపేట పట్టణంలోని మహంకాళి ఆలయంలో మహిళలు కార్తికమాస పూజలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని మహంకాళి, అయ్యప్ప, వేంకటేశ్వర, నగరేశ్వర, మార్కండేయ తదితర ఆలయాలో మహిళలు ఉసిరి చెట్టు వద్ద దీపాలను వెలిగించి పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం ఆలయాల్లో భక్తులు నైవేద్యాలు, మంగళహారతులను సమర్పించి పూజా కార్యక్రమాలను చేపట్టారు.